సాక్షి

పిణి చేశారు.

## బీమా పథకాలను ఖాతాదారులు వినియోగించుకోవాలి



కర్లపాలెం: బ్యాంకుల ద్వారా అమలులో ఉన్న బీమా పథకాలను బ్యాంకు ఖాతాదారులు వినియోగించుకోవాలని ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు చెప్పారు. స్థానిక యూనియన్ బ్యాంకులో జన సురక్ష పథకంపై ఖాతాదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎంపీడీవో మాట్లాడుతూ తక్కువ ప్రీమియంతో ఎక్కువ మొత్తంలో బీమా పథకాలు బ్యాంకుల ద్వారానే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఎల్‌డీఎం శివకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు జరుగుతున్న జన సురక్ష పథకంను 18 నుంచి 70 సంవత్సరాల లోపు వయస్సు వారికి పీఎం ఎస్‌బీవై ద్వారా సంవత్సరానికి రూ.20కే రూ.2 లక్షల ప్రమాద బీమా అందుబాటులో ఉందని తెలిపారు. 50 సంవత్సరాల వయస్సు వారికి పీఎం జేజేబీవై ద్వారా సంవత్సరానికి రూ.436 ప్రీమియంతో సహజ మరణం జరిగితే రూ.2 లక్షల బీమా అందుబాటులో ఉందని అన్నారు. ఇప్పటి వరకు యూనియన్ బ్యాంకులో ఖాతాలేని ప్రతి ఒక్కరూ జన్‌ధన్ ఖాతాలు తీసుకోవాలని సూచించారు. 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు వారికి 60 ఏళ్ల తరవాత పెన్షన్ పొందే పథకం అందుబాటులో ఉందని తెలిపారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ మానస మాట్లాడుతూ ఖాతాదారులు సక్రమంగా ఖాతాను వినియోగిస్తున్నప్పుడే బీమా పథకాలు అమలులో ఉంటాయని తెలిపారు. ఆగిపోయిన ఖాతాదారులు సీకేవైసీ, రీకేవైసీ ఎప్పటికప్పుడు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్కా లలితకుమారి, ఆర్‌సెటి డైరెక్టర్ బెనర్జి, బ్యాంకు సిబ్బంది అనీషా, భాను, శ్రీనివాసరావు, జగదీష్, గోపి, స్రవంతి, సందీప్, ప్రసాద్, సీఎఫ్‌ఎల్ సిబ్బంది మమత, శ్రీను ఖాతాదారులు పాల్గొన్నారు.